


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం | 21 సెప్టెంబర్ 2025

పేజీలు 8


# మీ సంక్షేమం,, మా బాధ్యత

**-మాటలు కాదు చేతలతోనే సమాధానం చెబుతాం,,**

**-వీరబల్లి మండలంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన రాజంపేట టీడీపీ ఇన్చార్జి చమర్తి**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మీ సంక్షేమం మా బాధ్యత అని, మాటలతో కాదు చేతలతోనే కూటమి ప్రభుత్వ పరిపాలన విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలకు సమాధానం చెబుతామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం వీరబల్లి మండలంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమం, గ్రామానికి అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రాజంపేట



నియోజకవర్గ వీరబల్లి మండలంలో పెదవీడు గ్రామం పుత్తవాళ్ళ పల్లి తాటికుంటపల్లి గ్రామపంచాయతీ నాయిని

మిగతా 2లో

# ఘనంగా రాజు హైస్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేటలోని రాజు హైస్కూల్ రెండు బ్రాంచ్‌లలో శనివారం ముందస్తు దసరా వేడుకలను ఆ హైస్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, హెచ్ఎంలు వీ.మోహన్ రెడ్డి, జీ.బాలగంగాధర్ నాయుడు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి ప్రతిమను పట్టు వస్త్రాలతో, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి విశేషంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థినిలు అమ్మవారి వేషాధారణలో అలరించారు. మరికొంత మంది విద్యార్థినిలు అమ్మవారి వేషాధారణతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సీఈఓ గుంటిమడుగు రఘురామ రాజు, హెచ్ఎంలు వీ.మోహన్ రెడ్డి, బాలగంగాధర్ నాయుడు లు నవరాత్రుల విశిష్టతను విద్యార్థులకు తెలియ చేశారు. విద్యార్థులు దసరా సెలవులను వృధా చేసుకోకుండా

మిగతా 2లో

## భారీ వర్షాలవల్ల చనిపోయిన వారి కుటుంబాలను

# పరామర్శించిన మంత్రి, కలెక్టర్

**-రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేత**

**-మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా 1 లక్ష రూపాయల తక్షణ సహాయం అందజేత**

**-భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటిలో భారీ వర్షాల వల్ల చనిపోయిన వారి కుటుంబాలను శనివారం ఉదయం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ లు పరామర్శించారు. రాయచోటిలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కారణంగా గల్లంతైన బాలిక యామిని కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. అదే విధంగా ఎస్ఎన్ కాలనీలో మృత్యువాతపడిన ముగ్గురు కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చెక్కులను మంత్రి మరియు జిల్లా కలెక్టర్ అందించారు. దీనికి అదనంగా మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా 1 లక్ష రూపాయల ఆర్థిక




మిగతా 2లో









# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** విశాఖపట్నంలోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా నూతనంగా నియామకం అయిన సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు కలిసి సన్మానించడం జరిగింది. సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ఎబివిపి కార్యకర్తగా విద్యార్థి రాజకీయాల నుంచి నిబద్ధతతో పనిచేసిన కార్యకర్త రమేష్ నాయుడు అన్నారు. క్రమశిక్షణతో పార్టీని నమ్మి పనిచేసిన సాధారణ కార్యకర్తకు సైతం భారతీయ జనతా పార్టీలో సముచిత స్థానం దక్కుతుంది అన్నారు. సాధారణ కార్యకర్త సైతం పార్టీఉన్నత పదవులను ఆశించి పొందగలిగే ఏకైక పార్టీ ఈ దేశంలో కేవలం బిజెపి మాత్రమే అన్నారు అనీ నేషన్ ఫస్ట్‌పార్టీ నెక్స్ట్, సెల్ఫ్‌లాస్ట్ అనే నియమాన్ని

మిగతా 2లో



## తపస్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో ఘనంగా గ్రీన్ కలర్ డే

**- పచ్చదనం ప్రాముఖ్యతను వివరించిన ఉపాధ్యాయులు**



**కలికిరి,మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గం,కలికిరి పట్టణం,కె.రెడ్డివారిపల్లెలో గల తపస్య పాఠశాల నందు శనివారం గ్రీన్ కలర్ డేని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆకుపచ్చరంగు ప్రకృతిలో బలమైన అనుబంధం కలిగి ఉంటుంది.ఈ రంగు తరచుగా ప్రశాంతత,అదృష్టం,ఆరోగ్యం వంటి వాటిని సూచిస్తుందని పాఠశాల కరెస్పాండెంట్ రామాంజులు నాయుడు వివరించారు.పిల్లలకు ప్రకృతిలో పచ్చదనం యొక్క ప్రత్యేకతను పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు.అలాగే పచ్చరంగు విద్యార్థులకు భవిష్యత్తులో ఎన్నో రూపాలలో ఉపయోగాలన్నింటిని చిన్న పిల్లలు పచ్చరంగును గర్తించేలా వివరించారు.పిల్లలందరూ పచ్చరంగులోని అన్ని వనరులను సేకరించి వాటిని తరగతిగదులలో ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పచ్చరంగు ఉట్టిపడేలా తరగతి గదులను అలంకరించారు.పచ్చదనం ఉపయోగిస్తూ విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి మోడెం శివప్రసాద్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా పోలీసులు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పోలీసులు చురుకుగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం, సబ్ డివిజన్ కార్యాలయాలు, సర్కిల్ ఇన్స్పెక్టర్ల కార్యాలయాలు, అన్ని పోలీస్ స్టేషన్లలో పోలీసులు శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు తొలగించి, చెట్లకు నీరు పోశారు. గుణపం, పారలు చేతబట్టి పరిసరాలను శుభ్రపరిచారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ. పని చేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం మెరుగుపడి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో శుభ్రతపై చైతన్యం పెంచే దిశగా కృషి చేస్తున్నామని పోలీసులు స్పష్టం చేశారు.

## కడప జిల్లా నూతన ఎస్పికి జాప్ సభ్యుల సన్మానం



**సిద్ధవటం మేజర్ న్యూస్:** కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టినటువంటి ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కడప జిల్లా జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) అధ్యక్షులు మాదాల.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, జిల్లా ఎస్పీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ అసాంఘిక శక్తులను అడ్డుకోవడంలో పాత్రికేయులు తమ వంతు పాత్రను విధిగా పోషించాలని అన్నారు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి సమాచారాన్ని నేరుగా తనకు కూడా అందించవచ్చని తెలిపారు, పాత్రికేయులు రాసే వార్తలు క్లారిటీగా ఉండాలని తద్వారా వాస్తవాలు ప్రజలకు అధికారులకు చేరువ కావడం వలన బాధితులకు సొసైటీకి కూడా పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని తెలిపారు, బాధితులకు తక్షణ న్యాయం జరిగేందుకు కూడా అవకాశం ఉంటుందని అన్నారు,జిల్లా ఎస్పీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులతో పాటు జాప్ జిల్లా కార్యవర్గ జాప్ సభ్యులు రామాంజులు, భరత్ రెడ్డి,నాగేష్ నాయుడు, ప్రతాపరెడ్డి, మల్లికార్జున, దానమయ్య,శీను పాల్గొనడం జరిగింది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్



**(మొదటి పేజీ తరువాయి)**కార్యకర్తలు ఎప్పుడూ నెమరువేసుకోవాలన్నారు. అనంతరం నూతన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మెన్ పోతుగుంట రమేష్ నాయుడు పివిఎన్ మాధవ్ ను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ,పార్టీ పెద్దలు ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వర్తిస్తానని శ్రీశైలం దేవస్థాన పరిపాలన, పవిత్రతను చిత్తశుద్ధితో కాపాడుతానని దైవకార్యాన్ని పార్టీ పెద్దలు పెట్టడం ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్ బీజేవైఎం నాయకులు ఇప్పిలి మూర్తి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ సంక్షేమం,, మా బాధ్యత





**(మొదటి పేజీ తరువాయి)** వారి పల్లి నందు రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే నీటి సమస్యతో బాధపడుతున్న వారికి సమస్య పరిష్కారానికి వెంటనే చూపారు. ప్రతి కుటుంబంతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, ముఖ్యంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనాలతో పాటు, ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూ, భవిష్యత్తులో వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజలు కూడా అంతే స్మార్ట్ గా ఆలోచించి కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో పలు శాఖలకు సంబంధించిన అధికారులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా రాజు హైస్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు



**(మొదటి పేజీ తరువాయి)**సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురిసినందువల్ల చెరువులు, వాగులు, వంకలలోకి నీళ్లు చేరాయని, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈతవెళ్లడం చేయకూడదన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారు తమ పిల్లలు ఆడుకోవడానికి ఎక్కడికి వెళు న్నారో తెలుసుకుంటూ ఉండాలన్నారు. నీళ్ళు ఉన్న ప్రాంతాలకు వెళ్లకూడదు అని తల్లిదండ్రులు తమ పిల్లలకు వివరంగా చెప్పాలని తెలిపారు. ఈకార్యక్రమంలో లోయర్ సెక్షన్ ఇంచార్జీ లు హబీబ్, గుర్రంకొండ కృష్ణవేణి, ఉపాధ్యాయులు నాగజ్యోతి, సోనీ, రాజేశ్వరి, నాగమణి, మాలతి, సుధారాణి, శశికళ, శిరీష, జయప్రకాశ్, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలవల్ల చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన మంత్రి, కలెక్టర్



**(మొదటి పేజీ తరువాయి)**సహాయం అందజేశారు. భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ లు పరిశీలించారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికారిక యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని మంత్రి మండిపల్లి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి తాసిల్దార్ నరసింహాకుమార్, తదితరులు పాల్గొన్నారు.







## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**సిద్ధవటం మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటూ దైనందిన విధులను మరింత సమర్థవంతంగా నిర్వర్తించవచ్చని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు పేర్కొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయం ఆవరణంలో పరిసరాలను స్వయంగా శుభ్రపరిచారు. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అందరికి స్ఫూర్తి కలిగిస్తుందని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో లిప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు.సభలో మాట్లాడిన సందర్భంగా ఎమ్మెల్యే ఒక కీలక అంశాన్ని ప్రస్తావించారు. తనిఖీ చేసిన సమయంలో టీచర్ లేని కారణంగా ఒక ప్రభుత్వ పాఠశాల మూసివేయబడిన విషయాన్ని గమనించారని తెలిపారు. పిల్లల చదువు అన్నిటికంటే ముఖ్యమని గుర్తుచేస్తూ, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.అరవ శ్రీధర్ త్వరలోనే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి పాఠశాలలో అవసరమైన సంఖ్యలో టీచర్లు ఉండేలా కృషి జరుగుతోందని వివరించారు.ప్రస్తుతం ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు ఒక వినూత్న ఆలోచనను ఆయన ముందుకు తెచ్చారు. గ్రామాల్లో ఖాళీగా ఉన్న యువతను ప్రోత్సహించి తాత్కాలికంగా వారిచే క్లాసులు చెప్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అవసరమైతే వారికి తన సొంత జీతం నుంచి పారితోషికం చెల్లించేందుకు కూడా వెనుకాడనని చెప్పారు.ఎమ్మెల్యే గారి ఈ ఆలోచనకు సభలో పాల్గొన్న సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మెచ్చుకున్నారు. పిల్లల విద్యను రక్షించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని అరవ శ్రీధర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, ఎన్డీఏ కూటమి నేతలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా పోలీసులు




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పోలీసులు చురుకుగా పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం, సబ్ డివిజన్ కార్యాలయాలు, సర్కిల్ ఇన్స్పెక్టర్ల కార్యాలయాలు, అన్ని పోలీస్ స్టేషన్లలో పోలీసులు శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు తొలగించి, చెట్లకు నీరు పోశారు.గుణపం, పారలు చేతబట్టి పరిసరాలను శుభ్రపరిచారు.పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ. పని చేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం మెరుగుపడి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో శుభ్రతపై చైతన్యం పెంచే దిశగా కృషి చేస్తున్నామని పోలీసులు స్పష్టం చేశారు.

# ప్రజల సంక్షేమం కొరకు బాధ్యతగా పనిచేస్తున్నాం

**- ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం**

**- 9వ వార్డులో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానంతో ముందుకెళ్తోందని,ప్రజా సంక్షేమానికై బాధ్యతగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను 9వార్డు పరిధిలోని సుభాష్ రోడ్డు నందు వార్డు ఇంచార్జి నాదెళ్ల బాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు.రేషన్ కార్డును సైతం స్మార్ట్ కార్డు రూపంలో అందించడం జరిగిందన్నారు.గత ఐదేళ్ల పాలనలో వైసిపీ నాయకులు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు.సహజ వనరులను ఇష్టానుసారం దోచుకున్నారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మంజూరైన మెడికల్ కళాశాలలో నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మించారని ఆరోపించారు.మదనపల్లి మెడికల్ కళాశాల భవనాల నిర్మాణంలో రూ.65 కోట్ల అవినీతి చోటుచేసుకుందన్నారు.దీనిపై వైసిపీ నాయకులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో వాటిని నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు.తద్వారా మంచి నాణ్యత ప్రమాణాలతో కళాశాలలను నిర్మించి పేదలకు నాణ్యమైన వైద్యం,ఉచిత వైద్యవిద్యను అందించేందుకు కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఎమ్మెల్యే సోదరుడు జంషీర్,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మీ,రాధమ్మ,విజయమ్మ,నాగమణి,మండిపల్లె మధుసూదన్ రెడ్డి,మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుళ్లాయప్ప, గెస్ట్ ఆఫ్ హానర్గా ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్ రామమూర్తి హాజరయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి కుళ్లాయప్ప మాట్లాడుతూ ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ విద్యార్థులు తమ చదువును చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్లి, ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, జూనియర్స్ మరియు సీనియర్స్ మధ్య సోదరభావాన్ని కొనసాగించాలని సూచించారు.శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీ కె.పీ.వి. సుబ్బయ్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతరమే. ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. వెనుకబడిన ప్రాంతమైన రాయచోటిలో ఈ సాంకేతిక విద్యాసంస్థను స్థాపించి పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. ౧ అనేక గోల్డ్ మెడల్స్, ప్రతిభా పురస్కారాలు పొందడం కళాశాల గర్వకారణం అన్నారు. మోటివేషనల్






స్పీకర్ రామమూర్తి మాట్లాడుతూ ఈ విద్యాసంస్థ ఎల్లప్పుడూ విద్యా బోధనలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, నాక్ గుర్తింపు మరియు అటానమస్ హొదా సొంతం చేసుకుందన్నారు. పరిశ్రమలతో విద్యార్థులకు వారధిగా నిలుస్తూ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఎంబీఏ విభాగాల విద్యార్థులను ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దుతోంది అని వివరించారు.ఈ సందర్భంగా వివిధ విభాగాల ప్రతిభావంతులైన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను బహూకరించారు. అనంతరం విద్యార్థులు ఉల్లాసభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలతో వేదికను కళకళలాడించారు.కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించింది.అసిస్టెంట్ డైరెక్టర్ డా. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కల్పవృక్షంలా నిలుస్తున్న ఈసంస్థను నెలకొల్పిన కె.పి.వి. సుబ్బయ్యకి అధ్యాపకులు, విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విలువలతో కూడిన రాజకీయాలే జనసేన పార్టీ లక్ష్యం

**- పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉంది**

**- ఏపీఐఐసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ స్పష్టం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని,విలువలతో కూడిన రాజకీయాలే జనసేన పార్టీ లక్ష్యమని ఏపీఐఐసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ స్పష్టం చేశారు.శనివారం ఎం.జి.గ్రాండ్స్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరంజీవి,పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. 10 ఏళ్లుగా జనసేన పార్టీలో పనిచేస్తున్నానని, తనకు పార్టీలో అనేక బాధ్యతలు అప్పగించి అధినేత పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పించారన్నారు.ఏపీఐఐసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరుగా ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశాడు.ఇందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్,ఇతర నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఈనెల 26వ తేదీన ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టరుగా బాధ్యతలు స్వీకరించబోతున్నట్లు ఆయన తెలిపారు.తనకు అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో గార్మెంట్స్, టమాటో ఫల్ప్ యూనిట్,ఆటోనగర్ నిర్మాణం,ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు.ఇటీవల కాలంలో కొన్ని ప్రజాసంఘాలు మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేటులో అక్రమ నిర్మాణాలు చోటుచేసుకున్నాయని ఆరోపించాయని,ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు, సలహాల మేరకు పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.దశాబ్ద కాలంగా తనవెంట నడిచి,తనకు అండగా నిలిచిన జనసైనికులు, వీరమహిళలు, మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.



# మిట్స్ లో ఆర్టికల్ ప్రెజంటేషన్,పేపర్ పబ్లికేషన్లపై అవగాహన కార్యక్రమం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము వారు విద్యార్థులకు జాతీయస్థాయి ఆర్టికల్ ప్రెసెంటేషన్ అండ్ పేపర్ పబ్లికేషన్లపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాప్రయాణం ప్రారంభ దశలోనే పరిశోధన,రచనా నైపుణ్యం మరియు విజ్ఞానాన్ని పంచుకునే అవకాశం కలిగే ప్రక్రియలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పత్రికా ప్రచురణలు అంటే ఏమిటి,అవి ఎందుకు అవసరమో తెలియజేస్తాయన్నారు.పేపర్ పబ్లికేషన్ అనేది ఒక విద్యార్థి లేదా పరిశోధకుడు చేసిన పరిశోధనను ఇతరులకు తెలియజేసే ప్రక్రియ.ఇది జాతీయ మరియు అంతర్జాతీయస్థాయి పత్రికల్లో ప్రచురించబడుతుంది. స్కోపస్, యూ.జి.సి,ఎస్.సి.ఐ లాంటి గుర్తింపు పొందిన జర్నల్స్‌లో పరిశోధన పత్రాలు ప్రచురించడం వల్ల వాటి ప్రాముఖ్యతమరింతపెరుగుతుంది.ఐ.ఈ.ఈ.ఈ, స్ప్రింజర్, ఎల్సెవిర్ లాంటి ప్రముఖ ప్రచురణ సంస్థల పత్రికలు కూడావిశ్వసనీయ వనరులుగా భావించబడతా యన్నారు. విద్యార్థులు తమ మొదటి సంవత్సరం నుంచే చిన్నస్థాయి లో వీటిపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.ఇది వారి వ్యక్తిగత మరియు విద్యా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుంది.అలాగే,గేట్,జీఆర్ఈ వంటి పోటీ పరీక్షలకు సన్నాహక సమయం లో కూడా ఇది మద్దతుఇస్తుందనితెలియజేశారు.ఈపోటీలలో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిత్య,డాక్టర్ సుధాకరన్ వివిధ కళాశాలల నుండి వందమందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆపద వేళల్లో విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



– ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న 500 మంది విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం ఫర్ గర్ల్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 5వ డాన్ బ్లాక్ బెల్ట్ డి.సదాశివ (కరాటే మాస్టర్) హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని తమను తాను కాపాడుకోవడానికి వివిధరకాల కరాటే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని,సమాజంలో పురుషులకు సమానంగా అన్ని రంగాలలో ముందుండాలని వివరించి,తమని తాము ఎలా కాపాడుకోవాలో శిక్షణనిచ్చారు.అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ నేటిసమాజంలో విద్యార్థినిలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని అన్నిరంగాలలో నైపుణ్యత సాధించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు మరియు ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ నళిని మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన క్రీడా పోటీలు



వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులతో అధికారులు

**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ గౌరీ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా పోటీలు రెండవ రోజు శనివారం ఘనంగా జరిగాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ పోటీలలో రాయచోటి డివిజన్ డిప్యూటీ డిఈఓ నాగయ్య, మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణ, పాటూరు ప్రధానోపాధ్యా యురాలు మాధవీలతలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్, డిస్కస్ త్రో, షటిల్ లలో 14, 17 సంవత్సరాల లోపు బాల బాలికలు రెండేసి జట్లుగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.వ్యాయామ ఉపాధ్యాయులు సుస్మిత, సునీత, జగన్, వెంకట మధు, రత్నకుమారి, ప్రభాకర్ తదితరులు ఈ పోటీలను ప్రణాళిక బద్ధంగానిర్వహించారు. పోటీలలో విజేతలైన వారిని ముఖ్య అతిధులు అభినందించారు. పరుగు పందెం, జావెలిన్ త్రో, ఖోఖో తదితర పోటీలనుదసరాసెలవులు అనంతరం నిర్వహిస్తామని ఈ సందర్భంగా పాఠశాల క్రీడల మండల కో ఆర్డినేటర్ గౌరీ ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, శిల్పి ఆనందా చారి, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకట సుబ్బయ్య, గొంటుముక్కల వెంకటరమణ, గీత, జ్యోతి ప్రియ, ప్రసాదరావు, ఆర్ వి రమణమ్మ, విజయ కుమారి, మస్తాన్, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి,షాకీర్‌హుస్సేన్,పెంచలయ్య,నాగలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు పట్టణంలో లబ్ధిదారుల నివాసానికి స్వయంగా వెళ్లి రేషన్ కార్డులు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పంపిణీ చేశారు. నియోజకవర్గంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామన్న హామీ ఇచ్చారు.స్థానిక పట్టణంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, ముఖ్యంగా అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా మరింత పారదర్శకంగా అవసరమైన సబ్సిడీ వస్తువులు అందుతాయని ఆయన అన్నారు. అనంతరం లబ్ధిదారుల నివాసానికి స్వయంగా వెళ్లి రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని, ఈ కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాలకు ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం కోసం మరిన్ని పథకాలను అమలు చేయడానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మీ పిసిఎన్ బ్రదర్స్ మణి నవీన్ స్థానిక ప్రజలు కూటమి నాయకులు, అధికారులు తదితరులు భారీగా పాల్గొన్నారు.



# వరదల్లో చిక్కుకొని మృతి చెందడం బాధాకరం

రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్ బాబు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో శుక్రవారం రాత్రి ఒక్కసారిగా కురిసిన భారీ వర్షాలతో నలుగురు మరణించడంప రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాయచోటిలో ఒక బాలిక మురుగు కాలువలో కొట్టుకుపోగా కాపాడేందుకు ప్రయత్నించిన ఆ పాప తల్లి, మరో యువకుడు ముగ్గురు మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు. కన్న బిడ్డను కాపాడుతూ తల్లి ప్రాణాలు కోల్పోవడం మరో యువకుడు వారిని రక్షించేందుకు ప్రయత్నించి తనువు చాలించిన ఘటన మనస్సును తీవ్రంగా కలచి వేసిందన్నారు. అదేవిధంగా రాయచోటి కే.రామాపురంలో చోటు చేసుకున్న మరో ఘటన విద్యార్థినులు వెళుతున్న ఆటో నీళ్ళల్లో బోల్తా పడి కొట్టుకుపోయిన బాలిక మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు.



బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తుపానులు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న నేపథ్యంలో , కొన్ని ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ వర్షపాతం నమోదు కావడం, క్లౌడ్ బరస్ట్ వంటి పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రసాద్ బాబు సూచించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# ఉరుసు ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో జరుగు హజరత్‌మహబూబ్ సుభాని ఉరుసు ఆహ్వాన పత్రికలను దర్గా వద్ద దర్గా కమిటీ అధ్యక్షులు అగ్రహారం కాలేశా ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ 17వ సంవత్సర ఉరుసు ఉత్సవాలు 6వ తేదీన దీపోత్సవం, 7న గంధోతవం, 8వ తేదీన ఉరుసు,ఖవాలీ పోటీలుజరుగుతాయన్నారు.కార్యక్రమం లో జహీర్,రఫీ,మెకానిక్ మస్తాన్, నాసిర్, బషీర్, జావిద్,దర్గాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన పోతుల సాయినాథ్

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ను తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు నిధులు కోరారు.గత ప్రభుత్వంలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు కృషి చేస్తానని పవన్ హామీ ఇచ్చారని అన్నారు. నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు. అధ్వానంగా మారిన రోడ్ల మరమ్మతులతో పాటు, కీలకమైన తాగునీటి ప్రాజెక్టులకు నిధులుమంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం కనీసం రోడ్ల మరమ్మతు



పనులు కూడా చేపట్టకపోవడంతో అనేక గ్రామాలలో రోడ్లు చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయి.వర్షంతోనియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాలరోడ్లన్నీదెబ్బతిన్నాయి.ఈ నేపథ్యం లో పంచాయతీరాజ్ శాఖ తరపున రోడ్ల మరమ్మతుకు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేయాలని పవన్ కల్యాణ్ కుకోరడం జరిగిందని సాయినాథ్ తెలిపారు.

# భర్త హత్య కేసులో భార్య,ఆమె సోదరుడు అరెస్ట్

– వివరాలు వెల్లడించిన డిఎస్పి మహేంద్ర

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : కట్టుకున్న భర్త హత్యకేసులో భార్యను,ఆమె సోదరుడిని రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు.ఈ మేరకు శనివారం స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషనులో డిఎస్పీ మహేంద్ర అరెస్టు సంబంధించిన వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన జరిపిటి రామన్న తరచూ మద్యం తాగి ఇంట్లో భార్యతో గొడవ పడేవాడు.దీనికితోడు అప్పులు ఎక్కువ కావడంతో అప్పిచ్చిన వారు ఇంటికి వచ్చి వేధింపులు చేసేవారు.దీంతో తరచూ భార్యాభర్తలు ఘర్షణ పడేవారు.ఈ క్రమంలో ఈ ఏడాది మార్చి 12వ తేదీన మద్యం తాగి వచ్చిన రామన్న భార్య రమణమ్మతో మరోసారి గొడవకు దిగాడు.ఆమెపై చేయి చేసుకోవడంతో ప్రతిఘటించిన ఆమె పప్పు గత్తితో దాడిచేస్తుంది.రామన్న కింద పడిపోవడంతో రమణమ్మతమ్ముడు ఈశ్వర్ రుబ్బు రోలు గుండుతో తలపై దాడి చేసి కొట్టడంతో రామన్నమృతి చెందాడు.దీంతో వారు మృతదేహాన్ని గోనె సంచిలో కట్టుకొని,ద్విచక్రవాహనంలోబి.కొత్తకోట పట్టణంలోనికస్తూర్బా పాఠశాల వెనుక వైపు ఉన్న హంద్రీ–నీవా కాలువ వద్ద పూడ్చిపెట్టారు.ఈ నేపథ్యంలో మూడు నెలల తరువాత మృతుడి తమ్ముడు లక్ష్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో కేసు



నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభిం చారు.కేసులో మృతుడి భార్య రమణమ్మ,ఆమె తమ్ముడు ఈశ్వర్లు దాడి చేసే హత్య చేసినట్లు నిర్ధారించారు.ఈమేరకు శుక్రవారం బి.కొత్తకోటకు వెల్లి మృతదేహానికి పంచనామా నిర్వహిం చారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ కేసును చాకచక్యంగా చేదించడంలో ప్రతిభ చూపిన సిఐ రాజారెడ్డి,ఎస్ఐ రహీ ముల్లా,సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# తల్లీ కొడుకుల బౌతికకాయాలకు నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**
అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో శుక్రవారం నాడు కురిసిన భారీ వర్షాల వల్ల నలుగురు వ్యక్తులు వరద నీటిలో కొట్టుకుపోయి మృతి చెందారు.ఈ మృతుల్లో రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీ లో నివాసం ఉన్న రామాపురం మండలం చిట్లూరు గ్రామం పాలన్నగారిపల్లె ఫక్కీరు పల్లె కు చెందిన షేక్ మునీరా, మరియు ఆమె కుమారుడు ఇలియాస్ లు వున్నారు. తల్లీ కొడుకుల మృతదేహాలను శనివారం పాలన్న గారిపల్లె ఫక్కీరుపల్లె లో వైఎస్ ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



సందర్శించి నివాళులర్పిం చారు. బాధిత కుటుంబాలను పరామర్శించి,ఓదార్చారు. కన్నీటి తో విలపిస్తున్న కుటుంభ సభ్యులను చూసి ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి గురయి ఆవేదన వ్యక్తం చేశారు. వారి మృతి పట్ల సంతాపం తెలిపి,వారి కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు తోడుగా ఉంటామన్నారు. బాధిత కుటుంబాలకుప్రభుత్వంఆర్థికసహాయం అందించాలని కోరారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగాఉండాలని సూచించారు.మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, రాయచోటి పట్టణ కన్వీనర్ నవాజ్, సర్పంచ్ రామాంజులు, మాజీ ఎంపిటిసి హరినాథ రెడ్డి,జిల్లామైనారిటీస్టీరింగ్ కమిటీ సభ్యులు రసూల్, అమరనాధ రెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కొరకు బాధ్యతగా పనిచేస్తున్నాం



ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం – 9వ వార్డులో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** :
రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానంతో ముందుకెళ్తోందని,ప్రజా సంక్షేమానికై బాధ్యతగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను 9వార్డు పరిధిలోని సుభాష్ రోడ్డు నందు వార్డు ఇంచార్జి నాదెళ్ల బాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు.రేషన్ కార్డును సైతం స్మార్ట్ కార్డు రూపంలో అందించడం జరిగిందన్నారు.గత ఐదేళ్ల పాలనలో వైసిపీ నాయకులు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు.సహజ వనరులను ఇష్టానుసారం దోచుకున్నారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మంజూరైన మెడికల్ కళాశాలలో నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మించారని ఆరోపించారు.మదనపల్లి మెడికల్ కళాశాల భవనాల నిర్మాణంలో రూ.65 కోట్ల అవినీతి చోటుచేసుకుందన్నారు.దీనిపై వైసిపీ నాయకులు ఎందుకు మాట్లాడ లేదని ప్రశ్నించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో వాటిని నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు.తద్వారా మంచినాణ్యతప్రమాణాలతో కళాశాలలను నిర్మించి పేదలకు నాణ్యమైన వైద్యం,ఉచిత వైద్యవిద్యను అందించేందుకుకృషిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఎమ్మెల్యే సోదరుడుజంషీర్,మాజీకౌన్సిలర్లు పులి మహాలక్ష్మీ, రాధమ్మ, విజయమ్మ, నాగమణి, మండిపల్లె మధుసూదన్ రెడ్డి,మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి తగిన గుర్తింపు ఇస్తాం



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్ , ప్రముఖ జనసేన పార్టీ నేత డా. పసుపులేటి హరిప్రసాద్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగాఉపముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ "మీరు పీలేరు నియోజకవర్గంలో జనసేన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఐక్యమత్యంతో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, కార్యకర్తల పనితీరును బట్టి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని సూచించినట్లు తెలిపారు. పార్టీ కోసం పార్టీ కోసం కష్టపడడం బలోపేతం చేయడం అభినంద నీయమని.మీరు చూపుతున్న ధైర్యం, నిబద్ధత, కృషి చూసి గర్వంగా ఉంది. మీ వెనుక నేను ఉన్నాను, జనసేన పార్టీ మొత్తం బలంగా నిలుస్తుంది. భవిష్యత్తులో మీకు పార్టీ తరఫున మరింత పెద్ద స్థాయిలో అవకాశాలు కల్పిస్తాం" అని స్పష్టం చేశారు.ఇంకా ఆయన, "పార్టీ అభివృద్ధికి కష్టపడే ప్రతి ఒక్కరినీ నేను



విలువ చేస్తాను. మీరు ముందుకు వెళ్ళే దారిలో ఎలాంటి అడ్డంకులు వచ్చినా పార్టీ తరఫున పూర్తిస్థాయిలో మద్దతు అందుతుంది. పీలేరు నియోజకవర్గంలో జనసేన బలాన్ని పెంచేందుకు మీరు చేస్తున్న కృషి భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇస్తుంది" అని ధైర్యం నింపారు.అలాగే పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారితో కలిశారు ఆయన సానుకూలంగా స్పందిస్తూ స్థానిక రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై కూడా చర్చలు జరిగినట్లు పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్ తెలిపారు.

# మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




**సంబేపల్లి మేజర్‌న్యూస్** : పచ్చదనం , పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ప్రజలందరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సంబేపల్లి లో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మూడో శనివారం రోజు "గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని పాశ్చాత్య దేశాలుమన సంస్కృతి నుంచి పరిశుభ్రతను నేర్చుకొని అమలు చేస్తున్నట్లు తెలిపారు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఇంట్లో అవసరాలకి ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ కవర్లను వినియోగించాలని సూచించారు.అనంతరం సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చివరిగా మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయ శాఖ అధికారి లక్ష్మీపతి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి రాధమ్మ, మండల తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల ఎంపీడీవో రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలకు ఆర్థికసాయం

ఎన్ఆర్ఐ టిడిపి చెంచు వేణుగోపాల్ రెడ్డి



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్** : భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు సహాయార్థం ఎన్నారై టీడీపీ యూఎస్ఏ చెంచు వేణుగోపాల్ రెడ్డి ఒక్కొక్కరికి 15 వేలు విరాళం అందించడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలో సంభవించిన భారీ వర్షాలకు మృతి చెందిన బాధితులను ఆదుకునే నిమిత్తం తనవంతు సహాయం విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు.పార్టీ కోసమే గాక, ప్రజల కోసం కూడా పరితపించే కార్యకర్తలు కేవలం టీడీపీకే సొంతమని చెంచు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.రాయచోటీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భారీ వర్షం, వరద కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోవడం నిజంగా బాధాకరం.పోయిన మనుషులను మనం తిరిగి తీసుకురాలేము గాని, ఆ కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం, పార్టీ నాయకులు ఉంటార ననీ. వారిని అన్ని రకాలుగా ఆదుకుంటాంమన్నారు.

# ఆంగ్ల భాషాభివృద్ధి కోసం విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** విద్యార్థులలో ఆంగ్ల భాషాభివృద్ధి కోసం క్విజ్ పోటీలు దోహదపడతాయని ప్రధానోపా ధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆంగ్ల ఉపాధ్యాయులు విజయ భాస్కర్, దేవప్రసాద్ రెడ్డి విద్యార్థులకు ఆంగ్లంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో అనర్గళంగా ఆంగ్లం మాట్లాడించే ప్రయత్నంలో భాగంగా క్విజ్ పోటీలు అనే కృత్యాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. దీనివలన విద్యార్థులలో ఉత్సాహం, పోటీ తత్వం పెరిగాయన్నారు. స్పెల్లింగ్, పదజాలము,వ్యాకరణము మొదలైన అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. వారానికి ఒకసారి ఒక్కొక్క సబ్జెక్టుపై పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.వీటివలనపోటీ పరీక్షలకు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందిఅన్నారు.దీనివలనవిద్యార్థులలో చదువుపట్ల ఆసక్తి పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
21 సెప్టెంబర్ 2025

## వర్షపు నీటిలో కొట్టుకుపోయి మృతి చెందడం దురదృష్టకరం

- మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల నలుగురు వ్యక్తులు వరద నీటిలో కొట్టుకుపోయిన దురదృష్టకర ఘటనపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం, ఒక బాలిక గల్లంత అయ్యి మృతి చెందడం బాధాకరమన్నారు. పట్టణంలోనిఎస్ఎన్‌కాలనీమాలిక్‌మసీదుప్రాంతానికిచెందిన మున్ని,ఆమె కుమారుడు ఇలియాస్ లు వరద నీటిలో కొట్టుకొని పోతుండగా వీరిని రక్షించేందుకు ముందుకు వచ్చిన ఎదురింటి వ్యక్తి గణేష్ తో పాటు ఈ ముగ్గురు మృతి చెందడం విషాదకరమని ఆయన అన్నారు.వారి కుటుంబాలపై ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే మృతుల కుటుంబాలకు సహాయంఅందించాలన్నారు.అలాగే,కొత్తపేటరామాపురం ప్రాంతానికి చెందిన చిన్నారి యామిని మురు గు కాలువలో పడిపోయి వరదనీటిలో కొట్టుకుపోయిమృతిచెందడం అత్యంత బాధాకరమన్నారు.ఈ ఘటనల నేపథ్యంలో ప్రజలువర్షాలసమయంలోఅప్రమత్తంగాఉండాలనిశ్రీకాంత్‌రెడ్డి సూచించారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ




**రాజంపేట మేజర్ న్యూస్** : రాజంపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించి స్వచ్ఛంద కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆవరణ నుండి ఆర్ అండ్ బి బంగ్లా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ పోలా శ్రీనివాసులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్ అండ్ బి బంగ్లా వద్ద అందరూ మానవహారంగా ఏర్పడి మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు అధికారులు ప్రజల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా బయోడి గ్రేడబుల్ మరియు జ్యూట్ బ్యాగులు వాడాలని కోరారు. అలాగే, బలిజపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను, పర్యావరణ పరిరక్షణ అవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎక్సైజ్ సీఐ మల్లికా, ఎక్సైజ్ ఎస్సై, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బైక్ అదుపుతప్పి రాజీవ్ నగర్‌లో వ్యక్తికి గాయాలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : శుక్రవారం రైల్వేకోడూరు సమీపం లో రాజీవ్‌నగర్ వద్ద బైక్ అదుపుతప్పి చిట్వేలి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సాయిరాం గాయపడ్డాడు. చిట్వేల్ నుంచి తిరుపతి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులుతెలిపారు. ఈఘటనలో సాయిరాం కు బలంగా తలకు, కాళ్లకు తీవ్రంగా గాయాలయ్యాయి. హుటాహుటిన స్థానికులు రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం అతన్ని తిరుపతికి తరలించారు. అతను చిట్వేల్ గొల్లపల్లి గ్రామానికి చెందిన సీపిఎంనాయకులుపందికాళ్ళమణిచిన్నకుమారుడుసాయిరాం అని తెలిసింది. తిరుపతిలోనిహాస్పిటల్ లో ఉన్న సాయిరాం ను టిడిపి నాయకులు పాటూరు శ్రీనివాసులురెడ్డి పరామర్శించారని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకోవాలి

- మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
- అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నలుగురి ప్రాణాలు కోల్పోయారు
- మురికి నీటి కాలువలద ఆక్రమణలు తొలగించాలి
- అధిక వర్షాలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా మురికి నీటి కాలువలో కొట్టుకుపోయి నలుగురు ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటనపై ఏఐటీయూసీ జిల్లా సమితి తీవ్ర విచారం వ్యక్తం చేస్తుంది. ఈ విషాదానికి బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక ఉపశమనంగా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కలిసి వెంటనే ఒక్కో కుటుంబానికిరూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు శనివారం రాయచోటి పట్టణం సుండుపల్లి రోడ్డు షిఫా హాస్పిటల్ ఎదురుగా ఉన్న మురికి నీటి కాలువను ఏఐటీయూసీ నాయకులు స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నలుగురు ప్రాణాలు కోల్పోయారని అధిక వర్షాలు పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డ్రైనేజీ కాలువలు ఆక్రమణలు గురైనా కారణంగా వర్షపు నీరంతా ఇళ్ళలోకి చేరి ఆస్తినష్టం అవుతోందని అన్నారు. రాయచోటి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా నిర్వహించకపోవడం, కాలువలు ఆక్రమణలకు గురి కావడం వలన ఇలాంటి సంఘటన జరిగిందని తెలిపారు. ఇది స్థానిక మున్సిపల్, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం అని ఆరోపించారు.బవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా స్థిరమైన డ్రైనేజీ ప్రణాళికను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన వర్షాల కారణంగా డ్రైనేజీ కాలువలు నిలువెత్తు నీటితో నిండిపోయాయన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రహదారులు, కాలనీలు నీట మునిగి పోయాయని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి బత్తలవెంకటరమణ,శేషాద్రిబాబు,నరహరి, జమీల్, ఖాదర్ వలీ, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- బీజేపీ యువనాయకులు పసుపులేటి గోపి స్పష్టం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ యువనాయకులు పసుపులేటి గోపి స్పష్టం చేశారు.శనివారం బి.కొత్తకోట పట్టణంలో రేషన్ దుకాణం-4 డీలర్ పద్మావతి ఆధ్వర్యంలో కూటం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన పసుపులేటి గోపి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని,తద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతోందన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.స్మార్ట్ రేషన్ కార్డులు ఆయా రేషన్ దుకాణాలలో లబ్ధిదారులు పొందవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో రవి,రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన రాజకీయాలే జనసేన పార్టీ లక్ష్యం

పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉంది - ఏపీఐఐసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని,విలువలతో కూడిన రాజకీయాలే జనసేన పార్టీ లక్ష్యమని ఏపీఐఐసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ స్పష్టం చేశారు.శనివారం ఎం.జి.గ్రాండ్స్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరంజీవి, పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు.10 ఏళ్లుగా జనసేన పార్టీలో పనిచేస్తున్నానని,తనకు పార్టీలో అనేక బాధ్యతలు అప్పగించి అధినేత పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పించారన్నారు.ఏపీఐఐసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరుగా ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశాడు.ఇందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్,ఇతర నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఈనెల 26వ తేదీన ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టరుగా బాధ్యతలు స్వీకరించబోతున్నట్లు ఆయన తెలిపారు.తనకు అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో గార్మెంట్స్,టమాటో ఫల్ప్ యూనిట్, ఆటోనగర్‌నిర్మాణం,ఎంఎస్ఎంఈపార్క్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు.ఇటీవల కాలంలో కొన్ని ప్రజాసంఘాలు మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేటులో అక్రమ నిర్మాణాలు చోటుచేసుకున్నాయని ఆరోపించాయని,ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు,సలహాల మేరకు పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి తనవంతు సహకారంఅందిస్తాననిస్పష్టం చేశారు.దశాబ్ద కాలంగా తనవెంట నడిచి,తనకు అండగా నిలిచిన జనసైనికులు,వీరమహిళలు,మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు



**కేవిపల్లి మేజర్‌న్యూస్** : కె.వి. పల్లి మండలం నూతన కాల వ దోర్నాలపల్లి మాదిగ పల్లి నందు తాసిల్దార్ నరేంద్ర కుమార్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం జరిగింది ఈ సమావేశానికి ఎంపీడీవో సుధాకర, ఎస్సై చిన్న రెడ్డప్ప పాల్గొని దళితుల సమస్యలపై అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లాల కన్వీనర్ ముల్లంగి చంద్రయ్య పాల్గొని పలు సమస్యలనుఅధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది దోర్నాలపల్లి మాదిగ పల్లెలో వెలుగు సంఘమిత్రగా పనిచేసే విశ్వనాథ రెడ్డి అనే వ్యక్తి మోసం చేసి కట్టిన డబ్బులు కూడా లెక్క తేల్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎంపీడీవో జోక్యం చేసుకుని సంఘమిత్రా ను తొలగించి వేరే వారిని అపాయింట్ చేయాలని ఏపిఎం అనురాధ కు చెప్పడం జరిగింది జరిగింది వీధిలైట్లు సమస్యను ఈఓ వెంటనే వీధి లైట్లు వేసి సమస్య పరిష్కారం చేస్తామన్నారు ఉపాధి హామీ పథకంలో మాకు పనులు కల్పించి ఆదు కోవాలని వారి కోరారు. ఎంపీడీవో వెంటనే కావాల్సిన పనులను గుర్తించి ఏపీఓ నాగరాజు కు ఇవ్వాలని ఆదేశించడం అయింది. దోర్నాలపల్లిలో వాటర్ ట్యాంకు లీకేజీ లో ఉన్నందువలన దాన్ని సరిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుని కోరడమైనది వర్షాలు కారణంగా రోడ్లు కోతకు గురై ఉన్నాయి వాటిని కూడా సిమెంట్ రోడ్లు ఏడానికి అంగీకరించారుకాలనీలోఅన్నికూడాపాతఇండ్లు తడుస్తున్నందు వలన ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తేవడం జరిగింది ఇల్లు వచ్చే వాళ్ళకి కచ్చితంగా ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తామని తాసిల్దార్ వారు హామీ ఇచ్చారు ముఖ్యంగా నూతన కాలువ పంచా యతీలో కుల వివక్ష ఉన్నందు వలన వెంటనే తాసిల్దార్ నరేంద్ర కుమార్ ఎంపీడీవో సుధాకర్ ఎస్సై చిన్నారెడ్డప్ప హొటల్ ను సందర్శించి ఆ హొటల్లో భోజనం వడ్డించమని అక్కడేతినే వరకు ఉంది హొటల్ యజమానులకు ఎస్సై కౌన్సిలింగ్ ఇచ్చి వీళ్లకు డైలీ టిఫిన్ భోజనం పెట్టకుండా ఇబ్బందులు గురిచేస్తే హొటల్సీ సీజ్ చేపిస్తామని కేసు నమోదు చేస్తామని కౌన్సిలింగ్ ఇవ్వడంజరిగింది ఈసమా వేశంలో ఏపీఎం అను రాధహరిబాబుఐసిడిఎస్‌సూపర్వైజర్ పలు శాఖలకు చెందిన అధికారులు ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల సెక్రటరీ అమృతపురి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి నాగేశ్వరయ్య యువ నాయకులు అశోక్ సామ్రాట్ దళిత నాయకులు ఈపూర్ ఆంజనేయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# క్రైస్తవులకు అభ్యున్నతి,శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

**టిడిపిలో కష్టపడిన వారికి ప్రాధాన్యత దక్కుతుంది - క్రైస్తవ సంఘాలు,పాస్టర్ల సమావేశంలో సంక్షేమ పథకాలపై చైతన్యం**

**టిడిపి సభ్యత్వ నమోదులో క్రియాశీలక పాత్ర - టిడిపి క్రిస్టియన్ విభాగం మాజీ ప్రధాన కార్యదర్శి బొనాసి జాన్ బాబు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా క్రైస్తవ విభాగాన్ని బలోపేతం చేయడంలో టిడిపి క్రిస్టియన్ విభాగం మాజీ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి,కార్య నిర్వాహక కార్యదర్శి,మదనపల్లి పట్టణం 29వ వార్డు బూత్ కమిటీ సభ్యుడిగా కెఎస్ఎస్ మెంబర్ బోనాసి జాన్ బాబు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.అలాగే మదనపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు షాజహాన్ బాషా సూచనలతో పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తు క్రైస్తవ సామాజిక వర్గం ఆదరాభిమానాలు చూరగొన్నారు.అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి క్రైస్తవులు సమస్యలు తీసుకు పోవడంతోపాటు పార్టీ ముఖ్య నాయకులు,పార్టీ పెద్దల ఆదేశాలు మేరకు నియోజకవర్గంలో క్రైస్తవ సమాజం అభివృద్ధికి వారి సహకారంలో స్థానిక ఎమ్మెల్యే అండదండలతో పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగుతున్నారు.నియోజకవర్గంలో క్రైస్తవులు సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారు.ఈ నేపథ్యంలోనే 2016,2018 సంవత్సరాల్లో బోనాసి బాబు సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం పీలేరు నియోజకవర్గం గుర్రంకొండ నుండి ప్రాతినిథ్యం వహించిన ఆయనకు ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగాను,ప్రధాన కార్యదర్శిగాను రెండు పర్యాయాలు అవకాశం కల్పించింది.2019 తరువాత మారిన రాజకీయ పరిస్థితుల్లో నేపథ్యంలో మదనపల్లికి వచ్చి స్థిరపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తిరిగి తెలుగుదేశం పార్టీకి పూర్తిస్థాయిలో సేవలందిస్తూ,క్రైస్తవ విభాగం పక్షాన పార్టీకి అండగా నిలిచారు.అంతే కాకుండా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మదనపల్లెలో పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు చేపించి ఆదర్శంగా నిలిచి ఎమ్మెల్యే నుండి అభినందనలు అందుకున్నారు.మదనపల్లిలో మినీ మహానాడును జయప్రదం చేయడానికి క్రైస్తవ విభాగాన్ని భాగస్వామ్యంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు.కడపలో జరిగిన మహానాడుకు మదనపల్లి నుంచి క్రైస్తవ సామాజికవర్గాన్ని తరలించడంలో అండగా నిలబడ్డారు.క్రైస్తవులను పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో నడవాలంటే అది కేవలం కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమని చైతన్యబరుచుతున్నారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల్లో క్రైస్తవులకు సముచిత స్థానాన్ని కల్పిస్తూ,అన్నమయ్య జిల్లాలోనూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి స్థానిక



సంస్థల్లోనూ,పార్టీ పదవుల్లోనూ ప్రాధాన్యత క్రమంలో అధిష్టానం అవకాశాలు కల్పిస్తూ ఉండడమే ఇందుకు నిదర్శనమనే సాంకేతాన్ని బలంగా జాన్ బాబు వినిపిస్తున్నారు.అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ క్రైస్తవులకు సమాధుల తోటల నిర్మాణానికి స్థలాల కేటాయింపు,చర్చిల నిర్మాణానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం,మైనార్టీ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవులకు అధికంగా నిధులు అందించి వారి ఆర్థిక పురోభివృద్ధికి సహకరించడం,విజయవాడలో 10 కోట్ల రూపాయలతో క్రిస్టియన్ భవన నిర్మాణాన్ని చేపట్టడం వంటి కార్య క్రమాలతో క్రైస్తవులను టిడిపి వైపు పెద్దఎత్తున ఆకర్షిస్తున్నారు.గతంలోనూ పీలేరు నియోజకవర్గంలో తన తండ్రి మరియు తాను కూడా తెలుగుదేశం పార్టీకి కిరణ్ కుమార్ రెడ్డి,చింతల రామ చంద్రారెడ్డి, ఇంతియాజ్అహమ్మద్,ఇక్బాల్అహమ్మదుల నాయకత్వంలో రెండు దశాబ్దాలకుపైగా పార్టీకి సేవలు అందించడం జరిగింది.ప్రస్తుతం మదనపల్లి నియోజక వర్గంలో పూర్తిస్థాయిలో పార్టీకి పనిచేస్తూ సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజలకు చేర వేయడం,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందించడం,తరచూ నియోజకవర్గంలో నిర్వహించే పాస్టర్స్ మీటింగులు,క్రైస్తవ సంఘాల సమావేశాల్లోనూ సూపర్ సిక్స్ మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వారిని పార్టీ వైపు ఆకర్షించడం జరుగుతొంది.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో నియోజకవర్గంలో క్రైస్తవులకు సముచిత స్థానం అందిస్తున్నారని,పాస్టర్లకు ఆగిపోయిన గౌరవ వేతనాన్ని తిరిగి పునరుద్ధరించడం,సబ్సిడీ రుణాల్లో పరిమితిని తొలగించి అర్హులందరికీ అవకాశం కల్పించేలా చూడటం,క్రైస్తవులందరికీ క్రిస్మస్ కానుకలు అందిస్తూ వారి కుటుంబాల్లో ఒక్కడిగా రాణిస్తున్నారు బోనాసి జాన్ బాబు.ఈ క్రమంలో గత ఏడాది జరిగిన సెమీ క్రిస్మస్ కు



జాన్ బాబు దంపతులకు ప్రత్యేక ఆహ్వానితులుగా పార్టీ నుండి ఆహ్వానించి సన్మానించడం జరిగింది.తెలుగుదేశం పార్టీ లో మాత్రమే క్రైస్తవులకు సముచిత స్థానం లభిస్తుందని విశ్వాసాన్ని నింపడంలో ఆయన బలంగా ప్రయత్నించడం జరుగుతోంది.క్రైస్తవ ఓటు బ్యాంకును టిడిపికి మళ్లించేందుకు క్రైస్తవ సంఘాలు,పాస్టర్స్ మీటింగులలో సూపర్ సిక్స్ పథకాలపై ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు లొంగకుండా చైతన్యం తీసుకువస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి క్రైస్తవ విభాగాన్ని చెరువ చేసేందుకు పార్టీ అధిష్టానం ఆదేశాలు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలతో శ్రీకారం చుట్టారు.త్వరలో జరగ నున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలకు క్రైస్తవుల మద్దతు ఉండేలా ప్రత్యేక చొరవతో ఇప్పటి నుండే ప్రయత్నం మొదలుపెట్టారు.ఒకవైపు శాసనసభ్యులతో సంబంధాలు కొనసాగిస్తూ,మరోవైపు పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తూ కార్యక్రమాలు నిర్వహణలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందిస్తూ వారి మద్దతును కూడగట్టడంలో బోనాసి జాన్ బాబు విజయవంతంగా ముందుకు సాగుతున్నారు.

# వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయకపోతే ఉద్యమిస్తాం

**వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్**



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా సమావేశం రాజంపేటలో స్థానిక ఎన్జీవో హెూం లో నిర్వహించడం జరిగింది. ఈ జిల్లా సమావేశం జిల్లా నాయకులు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. జిల్లా సమావేశానికి వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్, అన్నమయ్య జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, రాజంపేట సిఐటియు ఉపాధ్యక్షులు రవికుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదు. వీఆర్ఏలకు గత 8 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదు అన్నారు. రాష్ట్రంలో మంత్రులు ముఖ్యమంత్రులు మారుతున్నారు గాని వీఆర్ఏల కష్టాలు సమస్యలు తీర్చేవారు కనిపించడం లేదన్నారు. వీఆర్ఏలతో అక్రమ డ్యూటీలు చేయిసున్నారని, జీతం బెత్తడు, బండ చాకిరి చేస్తున్నారని, వీఆర్ఏలు శ్రమ దోపిడికి గురవుతున్నారని, ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేసి ప్రభుత్వ ఆదుకుంటుందన్నారు. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ చేస్తున్న ప్రదక్షణలు చేస్తున్న కనికరించడం లేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో వీఆర్ఏల గురించి ప్రస్తావన లేదు. చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో గా ప్రభుత్వం చేస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఏళ్ల తరబడి నామినీలుగా కనిపిస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించడం లేదన్నారు. ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుందన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన వీఆర్ఏలను ఆకలి బాధల నుండి ప్రభుత్వం ఆదుకోవాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని , అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్ శాతాన్ని 70% కు పెంచాలని,



అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరడమైనది. వీఆర్ఏల సమస్యలు పరిష్కారం చేయకపోతే త్వరలో విజయవాడకేంద్రంగాధర్నాలకుసిద్ధమవుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా అధ్యక్షులు,సిహెచ్ చంద్రశేఖర్, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కనీస వేతనం 18000 ఇస్తానని ఎన్నికల్లో చెప్పి , ఒక రూపాయి పెంచకపోగా, సిఐటియు పోరాడే సాధించుకున్న డి ఎ 300, రికవరీ చేశారన్నారు. ఎన్నికల్లో వీఆర్ఏలు వేతనాలు పెంచుతామన్నా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేతనాలు పెంచలేదన్నారు. తెలంగాణలో పే స్కేల్ అమలు చేయడంతో, వీఆర్ఏలకు, దాదాపు 20,000 పైగ వేతనాల అమలు అవుతున్నాయి అన్నారు. వేతనాలు పెంచకుండా, ఖాళీలు భర్తీ చేయకుండా, వీఆర్ఏలతో, నైట్ వాచ్మెన్ డ్యూటీలు, అటెండర్ డ్యూటీలు, డ్రైవింగ్ డ్యూటీలు, అక్రమంగా పని చేస్తున్నారుఅన్నారు. వాటిని తక్షణం రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం, కార్మికుల పోరాడే సాధించుకున్న, 8 గంటలను రద్దుచేసి, పెట్టకూడదారులకు అనుకూలంగా, 12 గంటలకు పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కూడా, 10 గంటలకు పెంచిందన్నారు. పని గంటల పెంపుకు,



లేబర్ కోడలు వ్యతిరేకంగా, పోరాడాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ, వీఆర్ఏలుఐక్యంగాపోరాడితమ హక్కుల సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గ్రామ సేవకుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సిఐటియు మాత్రమేనని, పోరాడే సంఘాన్ని బలపరిచి, తమహక్కుల సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్జీవో హెూమం నుండి, సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. సబ్ కలెక్టర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. తమ పరిధిలోఉన్నఅటెండర్,వాచ్మెన్ల పోస్టులు భర్తీ చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, మధు, మోడీ ప్రసాదు, లక్ష్మీకర్, మనీ, నరసింహులు, కోటి, తిరుపాలు, షేక్ ఖాదరవల్లి, లావణ్య, రత్నమ్మ, రమణయ్య ,పేరయ్య శ్రీను, బలరాం, సుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో వి ఆర్ఎ,లు పాల్గొన్నారు .అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆర్టీసీ పెట్రోల్ బంక్ ఉద్యోగులు : 6 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు



**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట ఆర్టీసీ పెట్రోల్ బంకులు 63 లక్షల నిధులు స్వాహా కావడంతో ఈ ఘటనకు సంబంధించి అన్నమయ్య, కడప ఆర్టీసీ డిప్యూటీవోలు, ఇతర ఉన్నతాధికారులు విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి ఇక్కడ అవినీతి జరిగిందని నిగ్గు తెల్చారు. ఈ ఘటనకు సంబంధించి శనివారం కడప డిపిటిఓ రాజగోపాల్ రెడ్డి రాజంపేట ఆర్టీసీ డిపో చేరుకుని అక్కడ డిఎం ఇతర అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై విచారణ చేపట్టారు. బాధ్యులైన రాజంపేట ఆర్టీసీ డిఎం రమణయ్య, ధరణి బాయి, డిసి ఆయిల్స్ పి ఆర్ నాయుడు, నర్సారెడ్డిల తోపాటు మరో ఇద్దరు క్లర్కులపై సస్పెన్షన్ వేటు వేసి నోటీసులు జారీ చేశారు. మరోపక్క ఆర్టీసీ పెట్రోల్ బంకుకు సంబంధించిన తాళాలను స్వాధీన పరుచు కున్నట్లు స్టేట్మెంట్లు తయారు చేస్తున్నారు. ఈ విషయంపై డి పిటి ఓ రాజగోపాల్ రెడ్డి ని వివరణ కోరగా తిరుపతికి వెళుతూ రాజంపేటఆర్టీసీడిపోనుసందర్శించిడిపో మేనేజర్ రమణయ్యనాకుబాగా తెలుసునని అతనితో ఇతర అధికారులతో కాసేపు మాట్లాడుతున్నానని చెప్పడం గమనార్హం.

# ప్లాస్టిక్ రహిత చిట్వేలిగా మార్చడం సాధ్యమేనా

వాతావరణాన్ని కలుషితం చేస్తున్న కవర్లు - టిఫిన్ తినేందుకు కూడా అరటిఆకు మరిచారు కవర్ వేశారు



**చిట్వేలి మేజర్‌న్యూస్** : ప్లాస్టిక్ రహిత చిట్వేలిని మార్చేందుకు సాధ్యమవుతుందా అన్న మాటకు సాధ్యం చేసి చూపిస్తామని అందుకు ప్రజల సహకారం అవసరమని ప్రభుత్వాలు చెబుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశంలో ప్లాస్టిక్ కవర్ల పై ప్లెక్సీ ల పై చర్చ జరగడం శుభపరిణామమని వాతావరణ పరిరక్షకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దినప్పుడే ఆరోగ్యకరంగా ప్రజలు కూడా ఉంటారని ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలను ఎన్ని విధాల చెప్పినా రకరకాల కవర్లు తినే తిండి వరకు కవర్లతోనే తినాల్సి వస్తుందన్న వాదన వస్తుంది. మరి చిట్వేలి మండలం వ్యాప్తంగా ఎక్కడ పట్టిన కవర్లు దర్శనమిస్తున్నాయి. గత రెండు సంవత్సరాల క్రితం కూడా కవర్లు అమ్మకూడదని కవర్లు వాడకూడదని నియంత్రించేందుకు చిట్వేలి గ్రామపంచాయతీ వారు అధికారులతో కలిసి దుకాణాలలో ఉన్న కవర్లకు స్వాధీనం చేసుకొని కవర్లు ఇంకా పెట్టకూడదన్న నిబంధన పట్టుమని పది రోజులు కూడా ఉండలేదు పొద్దున్నే నిద్ర లేచి బస్టాండుకు వస్తే అప్పట్లో చేతిలో గుడ్డ సంచి పట్టుకొని వస్తువులకు వచ్చేవారు. రాను రాను ఆ సంస్కృతి కరువైంది 10 రూపాయలకు ఏమన్నా కొన్న కవర్లో వేసి అనే మాట వచ్చేసింది. కవరు ఎంత ప్రమాదకరమో భూమిలో ఉంటే ఆ కవర్ భూమిని ఏ విధంగా తయారు చేస్తుందో అందరికీ తెలుసు. కానీ కనీసం మనం కడుపుకు తింటున్న వస్తువులలో కూడా వేడివేడిగా ఇచ్చే తినుబండారాల్లో కూడా కవరు వేసి ఆ వేడి వస్తువులు తింటున్నామన్నమాట మరిచిపోతున్నారు. ప్రజలు ఇంకేముంది కవర్లు సరఫరా చేసేవాళ్లు చిన్న స్థాయి కొట్టు కానివ్వండి పెద్ద స్థాయి దుకాణం వరకు ఎక్కడ పట్టిన కవర్లే చిట్వేలి మండలంలో రోడ్డు ప్రక్కన పల్లెలో పోయిన పేరుకుపోయిన చెత్తలో ఎక్కువ శాతం కవర్లే దర్శనమిస్తున్నాయి. ప్లాస్టిక్ రహిత మండలం గా తీర్చిదిద్దాలంటే ప్రజల సహకారంతోనే సాధ్యమని ప్రభుత్వాలు కూడా ప్రజలను కోరే పరిస్థితి ఏర్పడింది. మన ఆరోగ్యం మన చేతలారా పాడు చేసుకుంటున్నాం అన్న జ్ఞానం మనకు ఉన్న పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఆ కవర్లు రాను రాను మనిషిని పీల్చి పిప్పి చేసే పరిస్థితి కూడా ఉందన్న విషయం తెలిసి తప్పు చేస్తున్నామా అన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోయింది. కలుషితమైన వాతావరణం కవర్ల ద్వారా భూమి కూడా కలుషితమైందన్న మాటలు విశ్లేషకులు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రభుత్వ అధికారులు ప్లాస్టిక్ కవర్లపై నిషేధం ఏ విధంగా తీసుకువస్తారో వేచి చూడాల్సి ఉంది.

# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి : విద్యాశాఖ అధికారులు



**చిట్వేలి మేజర్‌న్యూస్** : ప్రతినెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు క్లస్టర్ మీటింగులు శనివారం, నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ క్లస్టర్ పరిధిలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ మండల విద్యాశాఖ అధికారి - 1 కోదండ నాయుడు, మరియు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఆధ్వర్యంలో నేడు క్లస్టర్ సమావేశము నిర్వహించడంజరిగింది. 19 పాఠశాలల ఉపాధ్యాయినిఉపాధ్యాయులుఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి - 1 కోదండ నాయుడు, మాట్లాడుతూ ,పరీక్షలలో వెనుకబడిన విద్యార్థులపై ఒక ప్రత్యేకమైనటువంటి కార్యాచరణను రూపొందించుకొని ఎస్ ఏ ఎం పి, 1, ఎఫ్ ఏ ,1 పరీక్ష నందు వారికి వచ్చినటువంటి మార్కుల నందు సి మరియు డి గ్రేడ్ పిల్లలను గుర్తించి, వారు చదువులో ఎందుకు వెనుకబడి ఉన్నారో, ఏ ఏ అంశాలలో వెనుకబడి ఉన్నారో గుర్తించి,వారికి ఒక ప్రత్యేకమైనటువంటి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని, వారందరినీ పై గ్రేడ్ కి తీసుకొని వచ్చేలాగా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పనిచేయాలని తెలిపారు.క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ కూడా క్లస్టర్ సమావేశంలో చర్చించిన అంశాలను పాఠశాలలో అమలు చేయాలని, విద్యార్థుల జీవితానికి బంగారు బాటలు వేయాలని తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ.నారా లోకేష్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వారి లక్ష్యాలు నెరవేర్చేలా ప్రతి ఉపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుని పనిచేయాలని తెలిపారు.మరో సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఉపాధ్యాయులందరూ కచ్చితంగా సమయపాలన పాటించాలని, ప్రతి విద్యార్థి పైన ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచాలని, ప్రభుత్వం విద్యార్థులపై, వారి భవిష్యత్తు కోసం చాలా డబ్బు ఖర్చు చేస్తుందని,వాటన్నింటినీ సద్వినియోగం అయ్యేలా చూడాలని తెలిపారు. చివరిగా మండల విద్యాశాఖ అధికారి క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు చిట్వేలి క్లస్టర్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు మరియు ఉన్నత పాఠశాలలకు అకాడమిక్ క్యాలెండర్ ను పంపిణీచేయడం జరిగింది.ఈ సమావేశంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులుదుర్గరాజు,మండల విద్యాశాఖ అధికారి కోదండరాయుడు ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సోఫియా, కామాటం వెంకటేశ్వర్లు, బాలసుబ్రమణ్యం,సతీష్‌సి.ఆర్.ఎం.టి చంద్రశేఖర్, మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వర్షపు నీటిలో కొట్టుకుపోయి మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో శుక్రవారం కురిసిన భారీ వర్షాల కారణంగా విషాదకర ఘటన చోటుచేసుకుంది. వరద నీటిలో కొట్టుకుపోయి ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఒక చిన్నారి మృతదేహం సుమారు 10 గంటల తరువాత లభ్యమైంది.ఎస్ఎన్ కాలనీ మాలిక్ మసీదు ప్రాంతానికి చెందిన మున్ని, ఆమె కుమారుడు ఇలియాస్ వరద నీటిలో కొట్టుకుపోతుండగా, వారిని కాపాడేందుకు ప్రయత్నించిన ఎదురింటి వ్యక్తి గణేష్ కూడా నీటిలో కొట్టుకుపోయాడు. ముగ్గురూ ప్రాణాలు కోల్పోవడం కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది.అలాగే, కొత్తపేట రామాపురం ప్రాంతానికి చెందిన చిన్నారి యామిని మురుగు కాలువలో జారి పడిపోవడంతో వరద ప్రవాహంలో కొట్టుకుపోయింది. దీర్ఘంగా సాగిన శోధన అనంతరం, ఆమె మృతదేహం మాండవ్య నది పరివాహక ప్రాంతంలోని కంప చెట్ల మధ్య కనిపించింది.ఈ ఘటనలపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, తక్షణం ప్రభుత్వ సహాయం అందించాలని ఆయన కోరారు. ప్రాథమికంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన స్వయంగా అందించారు.చిన్నపాటి వర్షాలకే ఇలాంటి ప్రమాదాలు జరగడం



ఆందోళన కలిగించే విషయం. అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా చూడాలి. ప్రజలు కూడా వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలి" అని మన్సూర్ అలీ ఖాన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దర్బార్ భాష, యహియ బాష తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట చెరువుకు నీరు చేరడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఏకశిలా నగరం ఒంటిమిట్టలో శుక్రవారం కురిసిన వరదల వల్ల అతి పెద్దదైన చెరువుల్లోనికినీటి జలకల ప్రజలను సంతోషపెట్టింది ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం నుండి పైప్లైన్ ను రిపేరు చేయించి ఒంటిమిట్ట చెరువు లో ఉన్న నీటితో పైప్ లైన్ నీరు కూడా తోడైతే తొందరగా చెరువు నిండుతుందని ఒంటిమిట్ట మండలంలోని రైతులు పొలాలు సస్యశ్యామలంగా ఉంటాయని ఒంటిమిట్ట బిజెపి మండల ప్రధాన కార్యదర్శి. జగదీష్ మరియు ఒంటిమిట్ట చెరువు సంఘం వైస్ చైర్మన్ కట్ట యాదయ్య కోరారు.



# స్వర్ణాంధ్ర. స్వచ్ఛంద్రలో మొక్కలు నాటే కార్యక్రమం

ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి




**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్** : ఒంటిమిట్ట మండలం లోస్వర్ణంద్ర -స్వచ్చంద్ర కార్యక్రమం నరవకాటిపల్లి గ్రామంలోని ఒంటిమిట్ట డంపింగ్ యార్డులో నిర్వహించారు. జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి,ఒంటిమిట్ట యంపిడిఒ. సుజాతమ్మ. ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్. డాక్టర్. భావన రెడ్డి. పంచాయతీ ఉపాధి హామీ ఎ. పి.ఒ. శివశంకర్ రెడ్డి, సూపర్ వైజర్ చంద్రశేఖర్ రెడ్డి మొక్కలు నాటారు.పరిశుభ్రత గురించి వివరించి, అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, మాజీ ఉప సర్పంచ్ బి. నాగరాజు, టిడిపి గ్రామకమిటీ ఉపాధ్యక్షుడు యం. రవిశంకర్, యం. పెద్ద సుబ్బయ్య, రాజా యాదవ్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులపతి, ఆర్. డబ్ల్యూ ఎస్. ఎ ఈ తులసి రెడ్డి నరవకాటిపల్లి సెక్రటరీ చంద్ర,, ఒంటిమిట్ట మరియు నరవకాటిపల్లి అంగన్వాడీ టీచర్లు డంపు యార్డు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె రేషన్ దుకాణంలో స్మార్ట్ రేషన్ కార్డులను మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాడ్ సుబ్బరాయుడు పంపిణీ చేశారు. శనివారం అరవపల్లె చౌక దుకాణంలో రేషన్ డీలర్ మహబూబ్ జాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రేషన్ సక్రమంగా అందించాలని సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందని ఈ అవకాశాన్నిప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# జనసేన కార్యకర్తకు పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు

జనసేన అధినేతపవన్ కళ్యాణ్ యువతకు స్ఫూర్తి - మాదినేని రాజా

**చిట్వేలి మేజర్ న్యూస్ :** జనసేన పార్టీసామాన్య కార్యకర్తకు జన సైనికులు మాదాసు నరసింహ, ఆధ్వర్యంలో మాదినేని రాజా,కు పుట్టినరోజు వేడుకలు శనివారం, చిట్వేలి జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. జనసేన కార్యకర్త మాదినేని రాజా, మాట్లాడుతూ జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రజలు మెచ్చిన నాయకుడు ఆయన స్ఫూర్తితో యువత ముందుకు వెళుతున్నామని. జనసైనికులు అందరూ హాజర అభిమానం మరువలేమన్నారు. పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం అది జనసైనికులకే సాధ్యమన్నారు. జనసేన నాయకులు మాదాసు నరసింహ, మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాట మా బాట అన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన ఏ సందేశం ఇచ్చిన తూచా తప్పకుండా పాటిస్తామని కూడా తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మద్దూరి మన్మథ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుపాకుల పెంచలయ్య, రాజు కుంట బాచి,పెద్దం గారి సాయి, పవన్ రాజు, మాదాసు శివ, రియాజ్, పగడాల శివకుమార్, యాదవ సంఘం నాయకులు చంగల్ రాయుడు, జన సైనికులు పాల్గొన్నారు.



# పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షి పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలల్ని కార్పొరేట్లకు పంచేపెట్టే విధానాన్ని విరమించుకోవాలి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాల్సిన పాలకులు ఇస్తున్న అందరికీ విద్య ,వైద్యం ఉచిత విద్య అనే హామీలు కేవలం కాగితాలకే పరిమితమా అన్న ప్రభుత్వం ఆధీనంలో ఉండాల్సిన ఆయా రంగాలను ప్రైవేటుపరం చేసి కార్పొరేట్ దోపిడీ వర్గాలకు అప్ప జెప్పేస్తున్నారు.ఆంధ్ర రాష్ట్రంలో అందరికీ వైద్య విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించడానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ ను గత ప్రభుత్వం కోరిక మేరకు 17 మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగ సంస్థలో నడపడానికి అవకాశం కల్పిస్తూ నిధులు కల్పించింది. ఆనాడు ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రారంభించడానికి ఆర్థిక పరిస్థితులు సరిపోవడం లేదని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. అదేమిటంటే మొదటి విడతలో ఐదు కళాశాలలు ప్రారంభిస్తాం. రెండవ విడత 5 కళాశాలలు అదేవిధంగా మూడో విడతలు ఏడు కళాశాలల్ని ప్రారంభిస్తామని ఆనాటి వైకాపా ప్రభుత్వం తెలిపింది.విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా మొదటి విడతలో ఐదు మెడికల్ కళాశాలల నిర్మాణం సకాలంలో పూర్తి చేసి మచిలీపట్నం ఏలూరు విజయనగరం రాజమహేంద్రవరం నంద్యాలలో ప్రారంభించడం జరిగింది. రెండో విడతలో ఉన్న పులివెందుల మెడికల్ కళాశాలకు ఎం ఎం సి 50 ఎం బి బి ఎస్ ఎంఎంసీ కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఎం సి కి లేఖ రాసిన కారణం వల్లనే 150 సీట్లు వరకు విద్యార్థులు అవకాశం కోల్పోయారు. మెడికల్ కళాశాలలో జీవో నెంబర్ 107, 108 అమలుపరస్తు ఏ,బీ,సీ కేటగిరీలుగా విభజించి ఏ క్యాటగిరి కన్వీనర్ కోటా కింద బి కేటగిరిలో ఏడాదికి 12 లక్షలు సీ క్యాటగిరిలో ఏడాదికి 20 లక్షలుగా నిర్ణయించారు. జీవో సారాంశం ప్రకారం కళాశాలల నిర్మాణం చేపట్టాలంటే ప్రభుత్వం చేతిలో నిధులు లేవని సెల్ఫ్ ఫైనాన్స్ కోటా అనే పేరుతో విద్యార్థుల స్వయంగా తమ కళాశాలలను తమ తీసుకుని వచ్చిన రుసుముతోనే ఆయా కళాశాలల అభివృద్ధికి తోడ్పడతారనే సారాంశంతో జీవో నెంబర్ 107,108 అమలు పరిచారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్నటువంటి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఇప్పటి విద్యాశాఖ మంత్రి యువగళం పాదయాత్ర చేసినప్పుడు వేలాది మంది విద్యార్థి యువతను సమీకరించి ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి వైకాపా ప్రభుత్వం వైద్య విద్యను అంగట్లో సరుకులాగా అమ్మేస్తున్నారు.మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లోనే ఈ జీవో నెంబర్ 107, 108 రద్దు చేస్తాను అని పగడ్బాలు పలికి వైద్య విద్యను ప్రతిఒక్క విద్యార్థికి అదేవిధంగా చొరవ చేపడతానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం కేవలం సెల్ఫ్ ఫైనాన్స్ కోట పేరుతో 50 పర్సెంట్ సీట్లను కార్పొరేట్ విధానంగా నడిపారు కానీ ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏకంగా పి 3 పద్ధతిలో పబ్లిక్ ,ప్రైవేట్ , పార్ట్నర్షిప్ భాగస్వామ్యం అనే విధానంతో ఏకంగా కళాశాలలన్నీ కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారు . ఎవడబ్బా సొమ్మని ఎవడికి దానధర్మం చేస్తున్నారు. ఒక ఎకరా ప్రభుత్వ భూమిని వంద రూపాయలకు ఇస్తారా అది కూడా 66 సంవత్సరాలకు లీజు అగ్రిమెంట్ ఇస్తున్నారు. మీకు విద్యార్థి యువత , ముఖ్యంగా వారి యొక్క తల్లిదండ్రులు ఓట్లు వేసి పరిపాలన చేసే అవకాశం కల్పించింది కేవలం ఐదు సంవత్సరాలు కానీ 66 సంవత్సరాలు కాదు చంద్రబాబు నాయుడు అర్థం చేసుకోవాలి. దీనివల్ల బడుగు బలహీనవర్గాల మధ్యతరగతి విద్యార్థులకు తీరని శాపంగా మారుతోంది. డబ్బు ఉన్నవాడు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి లేదా అప్పులు చేసి మరీ విద్యను అభ్యసిస్తారు. వైద్యునిగా స్థిరపడిన తర్వాత కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఆధునిక భవనాలు వైద్య యంత్ర పరికరాలు ఏర్పాటు చేసి పెట్టుబడిగా పెట్టి వైద్యరంగాన్ని వ్యాపారంగా తయారు చేసే అవకాశం ఉంది. తద్వారా పేద మధ్య తరగతి ప్రజలను అక్కడ కూడా దోపిడీ చేస్తున్నారు. ఇటువంటి సామాజిక, ఆర్థిక దోపిడీ విధానాన్ని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి ఆ వైపుగా తీర్మానం చేసి ఆమోదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చుడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని సి పి ఐ కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య హెచ్చరించారు.

# పరిశుభ్రతను పాటిద్దాం – ఆరోగ్యంగా జీవిద్దాం



## ప్రభుత్వ పాఠశాలను స్వచ్ఛ పాఠశాలగా తీర్చిదిద్దుతున్న విద్యార్థులు

**చిట్వేలి మేజర్న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలలో మూడవ శనివారం ,చేపడుతున్న "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర" కార్యక్రమం ద్వారా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనం కూడా ఆరోగ్యంగా ఉంటాము. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేలి నందు విద్యార్థులు, స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో పాఠశాలలోని పిచ్చి మొక్కలను చెత్తను తొలగించి తడి ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైనందున మన చుట్టుపక్కల ఉన్నటువంటి నిల్వ ఉన్న నీటిలో దోమలు సంఖ్య ఎక్కువగా ఉంటుందని,దోమల వలన మలేరియా, డెంగ్యూ, బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులు వ్యాపిస్తాయని , అపరిశుభ్రమైనటు వంటి నీటిని,ఆహారాన్ని తీసుకోవడం ద్వారా టైఫాయిడ్, పచ్చకా మెర్లు వచ్చే అవకాశం ఉంటుందని, పరిశుభ్రమైన ఆహారాన్ని స్వచ్ఛమైన నీటిని కాచి చల్లార్చిననీటినితాగడంద్వారామనంఆరోగ్యంగా ఉండవచ్చని కాబట్టి విద్యార్థుల ందరూ మీ చుట్టుపక్కల ఉన్నటువంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పొడిగా ఉంచుకుంటూ మీ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో శివ నారాయణ, నవీన్ కుమార్, వెంకటరమణ, మహమ్మద్ రఫీచిన్న, సుభాష్ చంద్రబోస్, చెన్నయ్య, గీతా రాణి,హాసిని, కళావతి, శిల్పకళ, సుజాత,సోఫియామొదలగు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# తపస్య పాఠశాలలో ఘనంగా గ్రీన్ కలర్ డే



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండలం, రెడ్డివారి పల్లి గ్రామం తపస్య (సుజిత్ విద్యాలయ) పాఠశాల నందు గ్రీన్ కలర్ డే ని కరస్పాండెంట్ రామాంజులు నాయుడు మరియు ఇన్చార్జ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామాంజులు నాయుడు మాట్లాడుతూ గ్రీన్ కలర్ అనగా ఆకుపచ్చ రంగు అని ఇది ప్రకృతితో బలమైన సంబంధం కలిగి ఉందని, ఈ రంగు ప్రశాంతత, అదృష్టం ఆరోగ్యాన్నిసూచిస్తుందని వివరించారు. అదేవిధంగా ప్రకృతిలో గల పచ్చదనాన్ని మనం ఏ విధంగా కాపాడాలో విద్యార్థులకు వివరించారు. చిన్నపిల్లలు సైతం పచ్చ రంగుని గుర్తించేలా వివిధ రకాల పచ్చని వస్తువులు పచ్చ రంగులో ఉన్న పండ్లు కూరగాయలు ఆకుకూరలు ఆకర్షణీయంగా తరగతి గదిని అలంకరించారు. కొందరు చిన్నారులు తమ వేషధారణ కూడా ఆకుపచ్చరంగు కాయలు పండ్లు ఆకారాలతోచూపించి కనువిందు చేశారు. పాఠశాల ఆవరణంలో ఆకుపచ్చ రంగు వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ప్రేమలత తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకుడు పాత్ర పోషించడంలో జగన్ విఫలం

## అభివృద్ధి,సంక్షేమాన్ని ఓర్వలేకపోతున్న వైసిపి నాయకులు – టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు ఒకటిన్నర సంవత్సరం కావస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ,మరోవైపు రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ ఏపీని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నారని,దీనిని వైసిపి నాయకులు ఓర్వలేకపోతున్నారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు.శనివారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యధారాజా తథాప్రజా అన్న చందంగా వైసీపీ నాయకుల వ్యవహార శైలి ఉందన్నారు.మాజీ సీఎం జగన్ మాటను వేదంగా భావిస్తున్నారని,వారు తమ ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఇటీవల మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశంపై నానా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.17 మెడికల్ కళాశాలలను తామే నిర్మించి పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్యను అందిస్తామని నమ్మబలికారన్నారు.



కేంద్రం ఇచ్చిన నిధులు,నాబార్డ్ రుణా లను దుర్వినియోగం చేశారని విమర్శించారు.నిన్న మదనపల్లి మెడికల్ కళాశాల సందర్శనలో భాగంగా స్థానిక వైసిపి నాయకులు కొందరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి నాయకులు వేల కోట్లు దోచేశారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వారి బంధువులు, ఆయన అనుచరులు ఏపీ లిక్కర్ స్కాం కేసులు రూ.4 వేల కోట్లు దోచేశారని,బహుశా ఈ విషయాన్నే వారు వెల్లడించారేమోనని ఎద్దేవా చేశారు. ఇక ఇసుక మాఫియాతో కనీవిని ఎరుగని రీతిలో దోపిడీ చేశారని,ముఖ్యంగా పిఎల్ఆర్ టిప్పర్ల ద్వారా ఇసుక వ్యాపారం పెద్దఎత్తున జరిగిందన్నారు.వైసిపి అధికారం కోల్పోయిన తర్వాత పిఎల్ఆర్ టిప్పర్ల ఆచూకి కనబడకుండా పోయాయ న్నారు.అంతేకాకుండా ప్రకాశం జిల్లాలో అంతులేని ఖనిజ దోపిడీ జరిగిందని,అప్పట్లో టిడిపి సానుభూతిపరులైన మైన్ యజమానులను బెదిరించి కోట్లాది రూపాయలను దోచుకోవడమే కాకుండా సిద్ధా రాఘవరావు లాంటి వారిని బలవంతంగా పార్టీలోకి చేర్చుకున్నారని విమర్శించారు.కూటమి ప్రభుత్వంలో అవినీతికి చోటు లేదన్నారు.నాయ కులంతా జవాబుదారి తనంతో పనిచేస్తారని స్పష్టం చేశారు.ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మాజీ సీఎం జగన్ చుట్టూ ఈడి ఉచ్చు బిగిస్తోందని,త్వరలోనే ఆయన జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.ఇంకా తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆపార్టీ చెప్పుకోవడం చూస్తుంటే ఏ గూటిపక్షులు ఆ గూటికే చేరుతాయనే సామెత గుర్తుకు వస్తోందన్నారు. వాస్తవానికి పిపిపి విధానం అందరికీ ఆమోదయోగ్యమైందన్నారు.ఈ పద్ధతిలో మెడికల్ కళాశాలను పూర్తిచేసిప్రభుత్వఅజమాయిషీలోనే వాటి నిర్వహణ ఉంటుందన్నారు.పిపిపి విధానం రాష్ట్ర శ్రేయస్సుకు సోపానంవంటిదన్నారు.ఇప్పటికైనామాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి,ఆపార్టీ నాయకులు ఇటువంటిఆరోపణలుమాని రాష్ట్ర అభివృద్ధికిబాటలువేయాలనిహితవు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్రాజన్న,గ్రామప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి,నాగరాజు,మొలకలదిన్నె శ్రీను, లక్ష్మన్న ,రెడ్డప్ప,మల్లికార్జున,కోళ్లబైలు రవి పాల్గొన్నారు.

# బీసీ కాలనీ,పాశం వీధులలో ఫాగింగ్

## శానిటరీ ఇన్స్పెక్టర్ బాబు నాయక్

**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** నగర పంచాయతీ పరిధిలో దోమల నివారణకు మున్సిపల్ కమిషనర్ జీ.వీ పల్లవి ఆదేశాల మేరకు శనివారం బీసీ కాలనీ,పాశం వీధులలో పారిశుద్ధ్య కార్మికులు ఫాగింగ్,మలాథిన్ స్ప్రే చేశారు.ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయించారు.గత కొంతకాలంగా దోమల బెడద ఎక్కువ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని నగర పంచాయతీ కమిషనర్ జీ.వి పల్లవి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన కమిషనర్ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణ చర్యలను చేపట్టారు.పట్టణంలోని ప్రధాన రహదారులు,వీధులలో మున్సిపల్ సిబ్బంది ద్వారా దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు.దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామని శానిటరీ ఇన్స్పెక్టర్ బాబు నాయక్ తెలిపారు.ప్రజలు సైతం దోమల బారిన పడకుండాఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



# మొక్కలు నాటుదాం...పర్యావరణాన్ని కాపాడుదాం

## మెడికల్ కళాశాల నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగం - మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి మదనపల్లి కొచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులు మెడికల్ కళాశాల భవన నిర్మాణంలో జరిగిన నాణ్యత లోపాలను ఎందుకు ప్రశ్నించలేదని ఎంఎల్ఏ షాజహాన్ బాషా నిలదీశారు.భవన నిర్మాణంలో బీమ్స్ పాముల వలె వంకరలు తిరిగాయిని,నిర్మాణానికి ఇసుక స్థానంలో మట్టిని వినియోగించారని విమర్శలు గుప్పించారు.ఇందులో ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరిగిన విషయాన్ని స్థానిక నాయకులు కూడ లేవనెత్తకపోవడం దుర్మాగమన్నారు. ఇందులో నిర్మాణ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.ఇందులో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం జరిగిందన్నారు.గత ప్రభుత్వం మొత్తం అవినీతితో అస్త వ్యస్తంగా సాగిందని, అప్పటి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి తాడేపల్లి ప్యాలెస్ వదిలి బయటకు రాలేదని మండి పడ్డారు. దింతో ఆయన కు రాష్ట్రంలో ఎక్కడ ఏమి జరుగుతోందొ వాస్తవాలు తెలియ లేదన్నారు. దింతో రాష్ట్రంలో అవినీతి పాలన సాగిందని ఏద్దెవా చేశారు.అలాగే శనివారం మదనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదుట కోమటివాని చెరువు దగ్గర మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే మొక్క నాటి నీరుపోసి ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే యం.షాజహాన్ భాషా మాట్లాడుతూ పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ,మానవ మనుగడ ముడిపడి ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు. ఇందులో భాగంగా విరివిగా మొక్కలు నాటడం వలన వాయు,శబ్ద కాలుష్యం తగ్గడంతో పాటు సకాలంలో వర్షాలు కురుస్తాయని తెలిపారు. ప్రజలకుమెరుగైనఆరోగ్యం ఆహ్లాదకర మైన వాతావరణం ఏర్పడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులురామిశెట్టి ఆంజనేయులు, బోనాసి జాన్ బాబు,కమలామర్రి కృష్ణ,జేసిబి వేణు,నక్కల దిన్నె శ్రీనివాసులు, నాగమణి,గౌస్, జేసిబి మధు,మోడెం సిద్దప్ప, కొరముట్ల నాగరాజు, బండి పవన్ కుమార్,బెల్లె రెడ్డి ప్రసాద్,కంచర్ల మల్లికార్జునాయుడు,జంగాలవెంకట రమణ, జెసిబి మధు,జెసిబి వేణు,డి.రమేష్ రెడ్డితోపాటు తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తే ఉద్యమం తప్పదు

## - ప్రభుత్వాన్ని కూడా పీపీపీ పద్ధతిలోకి మారుస్తారా..? - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య ఆగ్రహం




**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం పాడికట్టిందని సిపిఐ మదనపల్లె నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు పాడిగట్టి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం ఓపెన్ మార్కెట్లో వ్యాపారం పెట్టి,పేదలకు వైద్యాన్ని దూరం చేస్తూ వైద్యవిద్యను అభ్యసించే విద్యార్థుల రిజర్వేషన్లపైన దాడి చేస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి,మంత్రులు పిపిపి అంటే ప్రైవేట్ కాదని ప్రచారం చేస్తున్నారని, ప్రైవేట్ కాకుంటే కళాశాలల్లో ఓపి,మెడికల్ టెస్టులు,మందులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయమని ప్రకటించాలని డిమాండ్ చేశారు.పి4 ముసుగులో సి4ను రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తుందని, సి4 అంటే కార్పొరేటైజేషన్,కమర్షిలైజేషన్,కమ్యూనలైజేషన్,సెంట్రలైజేషన్ అని అన్నారు.ఆచరణకు సాధ్యం కాని బనకచర్లకు రూ.81 వేల కోట్లు ఖర్చు చేసిన రాష్ట్ర ప్రభుత్వం,మెడికల్ కళాశాలలకు రూ.8వేల కోట్లు ఎందుకు ఖర్చు పెట్టలేకపోతున్నారో చెప్పాలని నిలదీశారు.పి4 విధానం అంత మంచిదైతే అమరావతిని కూడా అప్పగిస్తారా అని ప్రశ్నించారు.పి4 పేరుతో మెడికల్ కళాశాలలను,గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ప్రభుత్వం ఎటిఎంగా మార్చుకుంటున్నారన్నారు.పీల్చే గాలి,త్రాగేనీరు,విద్య,వైద్యాన్ని పూర్తిగా పి4 పద్ధతుల్లోకి మార్చేశారని,ఇక మిగిలింది ప్రభుత్వమేనని,ఆ ప్రభుత్వాన్ని కూడా పి4 పద్ధతుల్లో మారుస్తారేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని కాపాడుతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే,పి4 విధానంలోకి మార్చుతుంటే ఎందుకు నోరు తెరవలేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు రెడ్డి, నరేష్,మాధవ్,దేవా విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు సిద్ధంగా ఉండాలి

## షెల్టర్ పాయింట్లు మరియు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు మరియు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మదనపల్లె రాజంపేట సబ్ కలెక్టర్లు, రాయచోటి ఆర్డీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలతో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. జిల్లాలో అత్యధిక వర్షపాతం వల్ల పొంగి ఉన్న వాగులు వంకలు దగ్గరికి ప్రజలు కోకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల వల్ల తెగిపోయే రహదారుల దగ్గర మరియు కల్వట్లు దగ్గర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను వెంటనే నిలిపివేయాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ శాఖ వారు అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్ఫార్మర్లు ఎలక్ట్రిక్ వైర్లపై దృష్టి సారించాలన్నారు. వెల్ఫేర్ హాస్టళ్లు, పాఠశాలలపై దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల మంచినీరు కలుషితమయ్యే ప్రమాదం ఉన్నందున మంచినీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండే తీసుకోవాల్సిన చర్యలను వెంటనే తీసుకోవాలని రాయచోటి రాజంపేట మదనపల్లె బి కొత్తకోట మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో కలుషితమైన నీరు ప్రజలు తాగకుండా చూడాలని ఆదేశించారు. వృద్ధులకు మహిళలకు చిన్న పిల్లలకు ఇబ్బంది కలగకుండా షెల్టర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామానికి ఒక షెల్టర్ కేంద్రం మ్యాప్ అయ్యేలా చూడాలన్నారు.ఈకేంద్రాలలోఅవసరమయ్యేఆహారము మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు కలిగే అనారోగ్య ఇబ్బందులు దృష్ట్యా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఆశా వర్కర్లు ఏఎన్ఎం లను వినియోగించుకొని తగిన చర్యలు చేపట్టాల న్నారు. ఈసమావేశంలోజిల్లాసంయుక్తకలెక్టర్ఆదర్శరాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు,పాల్గొన్నారు